వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

సోమవారం 10 మార్చి 2025

జ్యోతి దేవాలయాల్లో వెలుగులోకి వచ్చిన మరో శాసనం

సిద్దవటం, మార్చి 9, ప్రభాతవార్త:

సిద్దవటం మండలం జ్యోతి గ్రామంలో పెన్నానది ఒడ్డున వెలసిన జ్యోతిర్లింగేశ్వర స్వామి దేవాలయానికి దక్షిణంగా ఉన్న మండపంలో అడుగు భాగాన మరో శాసనం వెలుగులోకి వచ్చింది. ఇటీవల మహాశివరాత్రి సందర్భంగా దక్షిణ భారత పర్యాటక సంస్థ జిల్లా అధ్యక్షుడు జ్యోతి జార్జి, ప్రధాన కార్యదర్శి మురికినాటి శ్రీనివాసులు ఇక్కడ ఉన్న శివలింగాలను, మండపాన్ని సందర్శించారు. ఈ క్రమంలో మండపం అడుగున ఉన్న శాసనాన్ని కనుగొన్నారు. దీనిని ఫొటో తీసి బెంగళూరు(మైసూరు)లో ఉన్న శాసన లిపి నిపుణులు ఆచార్య మునిరత్నంరెడ్డికి పంపగా ఆయన పరిశీలించి ఇందులో చిక్క కసువ రాజు సతి ఆ (సె) అయిన 'మంగ వారికి అత్త పాపమ'వారికి అత్త తిప్పమ సిద్దేశ్వరునికి అని శాసనంలో ఉన్నట్లు తెలిపారని వారన్నారు. ఈ సందర్భంగా ఆచార్య మునిరత్నం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అంతే కాకుండా ఇలాంటి ప్రాచీన చరిత్ర కలిగిన శాసనాలకు రక్షణ కల్పించాలని కోరారు. వీరితో పాటు మహాశివరాత్రికి బందోబస్తు మీద వచ్చిన పోలీసు భరత్ కూడా ఉన్నట్లు తెలిపారు.

మదనపల్లి డివిజన్లో 144 సెక్షన్

డి.ఎస్.పి కొండయ్య నాయుడు

మదనపల్లి క్రైమ్ మార్చి 9 ప్రభాతవార్త.

మదనపల్లి డివిజన్ లో సోమవారం 144 సెక్షన్ అమలులో ఉంటుందని డీఎస్పీ కొండయ్య నాయుడు తెలిపారు. ఆదివారం డిఎస్పి విలేకరులతో మాట్లాడుతూ సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ సూచనలతో ఆదివారం రాత్రి నుంచి సోమవారం రాత్రి వరకు మదనపల్లి పట్టణంలో 30 పోలీస్ యాక్ట్ అమలతో పాటు, 144 సెక్షన్ కూడా అమలులో ఉంటుందన్నారు. వీధుల్లో మతపరమైన ర్యాలీలు, సమావేశాలు ధర్నాలు, నిషేధించామన్నారు. కేవలం భక్తులు వారి ఇళ్లలో ప్రార్థనా మందిరాల్లో పూజలు, ప్రార్థనలు చేసుకోవచ్చన్నారు. ఈ ఆంక్షలు ఉల్లంఘిస్తే అటువంటి వారి పై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని డి.ఎస్.పి హెచ్చరించారు.

ప్రభుత్వ భూముల అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు ఎప్పుడు?

ఆక్రమణలు తొలగించి 15రోజులు కావస్తున్న...

వత్తలూరు రోడ్డులో అధికారులు తొలగించిన ఆక్రమణలు



కడప జిల్లా, రాజంపేట మండలం, మిట్టమీదపల్లి పంచాయతీ సెక్రటరీ గారు వ్రాసి యిచ్చిన సర్టిఫికెట్టు విషయం !

వైయస్ఆర్ జిల్లా, రాజంపేట మండలం, మిట్టమీదపల్లి గ్రామ సర్వే నెం.1077/3 పైకి 5 సెంట్లు లేక 242 చదరపుగజములు గల జాగా మాకు అనుభవములో కలదు.

తూర్పు : ఈశ్వరయ్య నాయుడు గారికి చెందిన జాగా
పడమర : రోడ్డు
ఉత్తరం : ఈదురపము నేను దాసరి మస్తాన్ గారికి విక్రయించిన జాగా
దక్షిణం : ఈదురపము నేను దాంట్ల రామకృష్ణ గారికి విక్రయించిన జాగా
ఈమధ్యన 5 సెంట్లు లేక 242 చదరపుగజములు గల జాగా

పంచాయతీ కార్యదర్శి అక్రమంగా జారీ చేసిన సర్టిఫికెట్

రాజంపేట అర్బన్, మార్చి 09, ప్రభాతవార్త:

రాజంపేట మండలం వత్తలూరు రోడ్డులో కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న అధికారులు ఇంకా చర్యలు చేపట్టలేదు. 'వార్త' దినపత్రికలో గత నెల 22న 'ప్రభుత్వ భూముల్లో దొంగలు పడ్డారు' శీర్షికన వార్త కథనం వెలువడటంతో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి విచారణకు ఆదేశించారు. ఈ ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను కూడ చేపట్టారు. వీటిపై కూడ కొరడ ఝుళిపించాలని రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియాదేవిని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సబ్ కలెక్టర్ నైదియా దేవి, అడిషనల్ ఎస్పీ రామ్‌నాథ్ హెగ్డే, తహసీల్దార్ పీర్ మున్నీ స్వయంగా పర్యవేక్షించారు. అదేరోజున అక్రమ కట్టడాలను తొలగించేందుకు శ్రీకారం చుట్టారు. 2రోజుల పాటు ఆక్రమణలు తొలగించారు. ప్రధాన రోడ్డులోని ఆక్రమణలు తొలగించిన తర్వాత కలెక్టర్‌కు నివేదిక పంపారు. కూచివారి పల్లె గ్రామ పొలం సర్వే నెంబర్ 1584లో 4.90ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ ప్రభుత్వ భూమిలోనే సుమారు 2.15ఎకరాలకు పైబడి అక్రమ నిర్మాణాలను తొలగించారు. 80సెంట్ల విస్తీర్ణం ఆక్రమించి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించడమే కాకుండా వెనుక వైపు ఆక్రమించారు. ఓ అధికారి మిట్టమీది పల్లె గ్రామపొలం సర్వే నెంబర్‌తో తప్పుడు ధృవపత్రాన్ని కూడ అందజేశారు. ఈ విధంగానే పలు ఇళ్ల నిర్మాణాలను చేపట్టారు. అంతటితో ఆగకుండా స్థానిక వైసీపీ నేత మరికొందరు కలిసి నియోజకవర్గ ముఖ్య నేత సహకారంతో పెద్దఎత్తున ప్రభుత్వ భూములనే తప్పుడు సర్వే నెంబర్ వేసి సుమారు 34రిజిస్ట్రేషన్‌లు కూడ గుట్టుచప్పుడు కాకుండా చేశారు. అసలు విశేషం ఏమిటంటే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన రిజిస్ట్రేషన్‌లన్ని మిట్టమీద పల్లె గ్రామ పొలం సర్వే నెంబర్ 1077/3 నెంబర్ పేరుతో తహసీల్దార్, మిట్టమీద పల్లె పంచాయతీ కార్యదర్శులు సర్టిఫికెట్లను కూడ జారీ చేశారు. విశేషం ఏమిటంటే తప్పుడు ధృవపత్రాలతో తహసీల్దార్, పంచాయతీ కార్యదర్శులు ఇచ్చిన సర్టిఫికెట్‌లోని సర్వే నెంబర్ 1077/3 నిషేధిత భూమి కావడం విశేషం. అయినా కూడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 2020, 2021, 2022, 2023, 2024లో పెద్దఎత్తున అక్రమంగా రిజిస్ట్రేషన్ లావాదేవీలు జరిగాయి. 'వార్త' కథనంతో కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారి శ్రీనివాసులు నివేదిక కూడ సిద్ధం చేశారు. రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయంతో పాటు రాజంపేట సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాసులు జిల్లా రిజిస్ట్రేషన్ అధికారి అక్రమ రిజిస్ట్రేషన్ల వివరాలను పంపారు. అలాగే రాజంపేట తహసీల్దార్ పీర్ మున్ని కూడ కలెక్టర్‌కు నివేదిక పంపారు. ఇంకా సర్వే నెంబర్ 1584లో అక్రమ కట్టడాలు, ఆక్రమణలు ఉన్నట్లు క్షేత్రస్థాయి విచారణలో రెవెన్యూ అధికారులు గుర్తించారు. అక్రమ రిజిస్ట్రేషన్‌లు పక్కా మోసం అని తేలిపోయింది. అయితే ఈ సంఘటన జరిగి 15రోజులు దాటుతున్న ఇంతవరకు అక్రమ రిజిస్ట్రేషన్ల రద్దుకు అధికారులు ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారో అర్థం కావడం లేదు. దీనికి తోడు అక్రమ రిజిస్ట్రేషన్లకు సహకరించిన అధికారులపై కూడ ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇకనైనా కలెక్టర్ వత్తలూరు రోడ్డులో ప్రభుత్వ భూములు ఆక్రమించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యవహారంపై అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేసేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేదంటే మరిన్ని అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగే అవకాశం లేకపోలేదు.

ఉత్కంఠ భరిత పోరులో జయకేతనం ఎగురవేసి అఖండమైన విజయం సాధించిన భారత్ జట్టుకు అభినందనలు తెలిపిన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 గెలిచిన టీమ్ ఇండియాకు శుభాకాంక్షలు. ఫైనల్ మ్యాచ్ లో కివీస్ పై భారత జట్టు ఘనవిజయం దేశం గర్వించదగ్గ విషయం. టీమ్ ఇండియా సమిష్టి పోరాట పటిమ, జట్టు సభ్యులు కనబరిచిన ప్రతిభ ఆదర్శం. బౌలింగ్, బ్యాటింగ్‌లో అద్భుతంగా రాణించి విజయం సాధించిన జట్టు సభ్యులకు అభినందనలు.

మహిళల ఆర్థిక అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్ రాజు

రాజంపేట అర్బన్, మార్చి9 ప్రభాతవార్త

రాష్ట్రంలో మహిళల ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు జమ్మర్థి జగన్మోహన్‌రాజు అన్నారు. రాష్ట్రంలో లక్ష మందిమహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేనేత రంగం ద్వారా మహిళలకు చేయూతనిస్తూ మహిళా ప్రగతికి ప్రతి జిల్లాకు 60 లక్షల రూపాయలు కేటాయించారని అన్నారు. మహిళల చేత డ్వాక్రా ఉత్పత్తులను రికార్డు స్థాయిలో విక్రయించారన్నారు.చిన్న తరహా వ్యాపారాలను మహిళలు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ ఒప్పందం కుదుర్చుకుని రాపిడ్ తో మహిళలకు 30 వేల వరకు లబ్ధి చేకూరేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు.మహిళల చేత అరకు కాఫీ అవుట్ లను ఏర్పాటు చేసి మహిళలు మహారాణులను చేస్తున్నామని చెప్పారు .17.73 కోట్లతో లక్షకు పైగా అంగన్వాడి వర్కర్ల గ్రాట్యుటీ అందిస్తున్నామని, అలాగే ఆశా వర్కర్లకు కూడా అమలు చేశామన్నారు. విశ్వకర్మ ద్వారా లక్ష రూపాయల రుణం అందించే మహిళలకు ఆర్థికంగా మద్దతుగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బ నరసయ్య నాయుడు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్,మాజీ మండల అధ్యక్షుడు కోవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు, జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షుడు చుండు సుధీర్ నాయుడు, పాల్గొన్నారు.

కోదండరామస్వామి ఆలయంలో శాస్త్రోక్తంగా మహా సంప్రోక్షణ

ఒంటిమిట్ట మార్చి 9 ప్రభాతవార్త

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో ఆదివారం ఉదయం శాస్త్రోక్తంగా మహా సంప్రోక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు దంపతులు, జెఈవో శ్రీ వి. వీరబ్రహ్మం పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఉదయం మూర్తి హోమం, శ్రీ మద్రామాయణ హోమం, పంచసూక్త పవమాన హోమములు నిర్వహించారు. అనంతరం ఉదయం 9:30 గంటలకు మహా పూర్ణాహుతి, ఉదయం 10.15 నుండి 11:30 గంటల వరకు వృషభ లగ్నంలో మహా సంప్రోక్షణ మరియు మహా కుంభాభిషేకము, స్వర్ణ పుష్పార్చన శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, డిప్యూటీ ఈవోలు శ్రీ నటేష్ బాబు, శ్రీ గోవింద రాజన్, శ్రీ సెల్వం, శ్రీమతి ప్రశాంతి, ఎస్ ఈలు శ్రీ వేంకటేశ్వర్లు, శ్రీ మనోహర్, వీజీవో శ్రీమతి సదాలక్ష్మి, ప్రెస్ అండ్ సేల్స్ వింగ్ ప్రత్యేక అధికారి శ్రీ రామరాజు తదితరులు పాల్గొన్నారు

కార్మికుల ఇళ్ళ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె, మార్చి 9 ప్రభాతవార్త :

మదనపల్లె రూరల్ మండలం వలసపల్లె పంచాయితీలో ఉన్న జ్యూస్‌ప్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులకు ఇళ్ళ నిర్మాణాలకు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జ్యూస్ ప్యాక్టరీలో గత 15ఏళ్ళుగా పనిచేస్తూ ఎన్నో అవాంతరాలు ఎదుర్కొవడమే కాకుండా ఇండ్లు నిర్మాణాలకు నోచుకోలేక బాధపడుతున్న కార్మికులకు తెలుగుదేశం ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు లబ్నిదనదారుల నిర్మాణానికి భూమిపూజ చేశారు. 253మందికి ఇళ్ళ పట్టాలు మంజూరు అయ్యాయని అయినా గత 15ఏళ్ళుగా కాలయాపన జరుగుతున్న నేపథ్యంలో సంబంధిత అధికారులతో మాట్లాడి లబ్దిదారులు ఇండ్లు నిర్మించుకునేందుకు అనుమతులు ఇప్పించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే భూమిపూజ చేయడం కూడా జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలనో కత్తి లక్ష్మన్న, వెంకటరమణ, లబ్దిదారులు పాల్గొన్నారు.

పర్మనెంట్ సబ్ రిజిస్టర్ రానట్లేనా..

ఇన్చార్జ్ సబ్ రిజిస్టర్ తో పని కావట్లేదు అంటున్న ప్రజలు

రాయచోటి మార్చి 9 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా రాయచోటి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో గత కొన్ని నెలలుగా సబ్ రిజిస్టర్ కుర్చీ ఖాళీగానే ఉండిపోయింది. గతంలో పనిచేసిన సబ్ రిజిస్టర్ మదనపల్లెకు బదిలీ కాగా అతని స్థానంలో కొత్తగా వచ్చి కొద్ది రోజులు బాధ్యతలు నిర్వహించిన అనంతర సస్పెండ్ కావడంతో ఆయన స్థానంలో ఇంచార్జ్ సబ్‌రిజిస్టర్‌ను నిర్వహించడం జరిగింది. అయితే గతంలో సబ్ రిజిస్టర్ రోజుకు 50 నుంచి 60 పై వరకు రిజిస్టర్లు చేసేవారని ప్రస్తుతం ఇన్చార్జిగా ఉన్న ఇతను రోజుకు కేవలం పది కూడా రిజిస్టర్లు చేయకపోవడంతో అటు ప్రభుత్వానికి ఆదాయం తగ్గిపోవడంతో పాటు ఇక్కడ కూడా పెద్దగా పని కావట్లేదు అంటూ ఆరోపణలు వస్తున్నాయి. అదే విధంగా తనకు నచ్చిన రైటర్ లు తీసుకొచ్చిన డాక్యుమెంట్ లనే చేస్తున్నట్టు విమర్శలు రానే వస్తున్నాయి. ఇప్పటి కైన బదిలీ అయిన స్థానంలో పర్మనెంట్ సబ్ రిజిస్టర్ ను నిర్మించినట్లయితే కోట్లాది రూపాయలు భూముల వ్యాపార లావాదేవీలు జరిగే అన్నమయ్య జిల్లా రాయచోటిలో ప్రస్తుతం ప్రభుత్వ ఆదాయానికి గండిపడడమే కాకుండా చాలామందికి పనులు జరగడం లేదన్న విమర్శలు రానే వస్తున్నాయి ఏది ఏమైనప్పటికీ జిల్లా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని రాయచోటికి పర్మనెంట్ సబ్ రిజిస్టర్ను నిర్వహించాలని పలువురు కోరుతున్నారు ఈ విషయమే రాయచోటి ఇన్చార్జి సబ్ రిజిస్టర్ సురేష్ కుమార్ ను ప్రశ్నించగా రిజిస్టర్లు పెద్దగా కావడం లేదని రోజుకు పది అలా అవుతున్నాయని సమాధానం ఇచ్చారు.

పార్క్‌లో జిమ్ పరికరాలు

మరమ్మతులు చేయండి సారు

రాయచోటి మార్చు 9 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా రాయచోటిలోని కొత్తపేట రామాపురంలో గత ప్రభుత్వంలో సుమారు రెండు కోట్ల వ్యయంతో నిర్మించిన పార్కు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నప్పటికీ ప్రస్తుతం ఆ పార్కులో మెయింటినెన్స్ లేకపోవడం వలన జిమ్ పరికరాలు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయని పార్కుకు నిత్యం వచ్చే ప్రజలు వాపోతున్నారు మరమ్మతులు నోచుకోక విరిగిపోయి సుమారు సంవత్సరాలు గడుస్తున్న పట్టించుకోవడంలేదని జిమ్ము కు ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు అప్పటి ప్రభుత్వం ముందు చూపుతో టౌన్ ప్రజలకు ఈ పార్క్ ఎంతో అనువుగా ఉంటుందని నిర్మించడంతో బాగా సద్వినియోగం తెలుసుకోవడంతో పాటు అందులోని పరికరాలు పూర్తిస్థాయిలో విరిగిపోవడం వల్ల అక్కడికి వచ్చి పోయే ప్రజలు నిరాశతో వెను తిరిగి వెళుతున్నారు వాకింగ్ ట్రాక్ ఒకటి మాత్రం బాగా ఉండగా అక్కడికి వచ్చి పోయే ప్రజలకు కనీసం బాత్రూం సౌకర్యం కూడా లేవని ఉన్న వాటిని శుభ్రం చేయకపోవడం వల్ల దుర్వాసన వెదజల్లడంతో ఎవరు కూడా వాటిని ఉపయోగించుకోవడంలేదని వాపోతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని పార్కులోని జిమ్ పరికరాలను మరమ్మతులు చేయించి అక్కడికి వచ్చి పోయే ప్రజలకు సౌకర్యార్థం బాత్రూంలను శుభ్రంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ వాసు బాబును ప్రశ్నించగా ఏవైనా నిధులు వచ్చినప్పుడు పార్కుకు మరమ్మతులు చేయిస్తామని సమాధానం ఇచ్చారు

జాతీయ లోక్ అదాలత్ నందు 7546 కేసులు పరిష్కారం

- రూ.26,13,95,784 కక్షిదారులకు చెల్లింపు - రాష్ట్రస్థాయిలో వైఎస్ఆర్ కడప జిల్లాకు 5వ ర్యాంక్

కడప లీగల్, మార్చి 9, ప్రభాతవార్త:

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ మరియు ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా 16 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగింది. కడప నందు 5, ప్రొద్దుటూరు 3, రాజంపేట 3, రాయచోటి 2, బద్వేలు 2, జమ్మలమడుగు నందు 1 బెంచిని ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు వినియోగతించుకోవడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 7546 కేసులు పరిష్కరించడం జరిగిందని రూ.26,13,95,784 కక్షిదారులకు చెల్లించడం జరిగిందన్నారు. జమ్మలమడుగు నందు 1005, సిద్దవటం 137, రైల్వేకోడూరు 157, పులివెందుల 365, నందలూరు 80, లక్కిరెడ్డిపల్లె 26, కమలాపురం 129 కేసులు జాతీయ లోక్ అదాలత్ నందు పరిష్కరించడం జరిగిందన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో న్యాయమూర్తులు మరియు లోక్ అదాలత్ మెంబర్లు, కోఇదారులు, వారి వారి న్యాయవాదులతో సంప్రదింపులు జరిపి వారి వారి కేసులను పరిష్కరించుకోవడం జరిగిందన్నారు. కేసుల పరిష్కారంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా 5వ ర్యాంక్‌లో నిలిచిందన్నారు. అనంతరం మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరిగింది. జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ అయ్యే విధంగా కృషి చేసిన న్యాయవాదులకు, రెవెన్యూ సిబ్బందికి, పోలీసు అధికారులకు, వైద్యాధికారులకు, పత్రికా సిబ్బందికి, జిల్లా పబ్లిక్ రిలేషన్ అధికారులకు, రవాణాశాఖాధికారులకు, బ్యాంకు అధికారులకు, చిట్‌ఫండ్ అధికారులకు, లేబర్ శాఖ, మున్సిపల్, బీఎస్ఎన్ఎల్, ఏపీఎస్పీడీసీఎల్, ఆల్ ఇండియా రేడియో, రవాణాశాఖ, ఎక్సైజ్, రైల్వే, అడ్వకేట్ క్లర్కులకు, అగ్రికల్చర్ అధికారులకు జి.శ్రీదేవి, సీనియర్ సివిల్ జడ్జీ బాబాఫకృద్దీన్‌లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యా యమూర్తి వెంకటేశ్వరరావు, 4వ అదనపు జిల్లా న్యాయమూర్తి దినబాబు, సీనియర్ సివిల్ జడ్జీ ప్రత్యూష, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జీ ఆసిఫా సుల్తానా, ఎక్సైజ్ కోర్టు జడ్జీ హేమ స్రవంతి, మొబైల్ కోర్టు మెజిస్ట్రేట్ ఆశాప్రియ, కడప బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గుర్రప్ప, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కక్షిదారులు, బ్యాంకు అధికారులు, ఇన్సూరెన్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తనయుని విజయం వెనుక తల్లి !

క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్‌లనూ ఆడగల క్రికెటర్! ప్రపంచంలోని అత్యుత్తమ ఫాస్ట్ బౌలర్లలో ఒకడు. యార్కర్, బౌన్సర్, ఇన్‌స్వింగ్, ఔట్‌స్వింగ్.. అంటూ ఈ భారత ఫాస్ట్ బౌలర్ తన అమ్ములపొదిలోని అస్త్రాలతో.. ప్రత్యర్థికి చెమటలు పట్టించేస్తాడు. తాజాగా తన సూపర్ బౌలింగ్‌తో టీ20 2024 ప్రపంచకప్ పోటీల్లో టీమిండియాను ఛాంపియన్‌గా నిలిపాడు.. జస్‌ప్రీత్ బుమ్రా. అయితే, క్రికెటర్‌గా అతను రాణించడం వెనక.. తల్లి దల్జీత్‌కౌర్ పాత్ర ఎంతో!

పిల్లలు పసివాళ్లుగా ఉన్నప్పుడే భర్త జస్వీర్ సింగ్‌ని కోల్పోయారు దల్జీత్ కౌర్. అహ్మదాబాద్‌లో స్థిరపడిన పంజాబీ సిక్కు కుటుంబం వారిది. భర్తను పోగొట్టుకుని పుట్టెడు బాధలో ఉన్న కోడలిని చేరదీయాల్సిన బుమ్రా తాత సంతోక్ సింగ్ ఊరొదిలి వెళ్లిపోయాడు. దాంతో వారి జీవితం తలకిందులైంది. దల్జీత్ ఆ షాక్ నుంచి చాన్నాళ్లు కోలుకోలేకపోయారు. ఆర్థిక ఇబ్బందులతో బిడ్డలకు మూడుపూటలా భోజనమూ పెట్టలేని పరిస్థితి. అది గమనించిన దల్జీత్ స్నేహితురాలు దీపల్ నెలరోజులపాటు.. బుమ్రా, వాళ్లక్క జుహికా సంరక్షణ బాధ్యతని తీసుకున్నారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమించేందుకు అప్పటివరకూ గృహిణిగా ఉన్న దల్జీత్ గడపదాటి బయటకు రాక తప్పలేదు. కుటుంబ పోషణ కోసం టీచర్‌గా మారారు. కొన్నేళ్లలోనే ప్రిన్సిపల్ హోదానీ అందుకున్నారు. దీంతోపాటు పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేస్తూ.. రోజుకు 16 నుంచి 19 గంటలు కష్టపడేవారు. పిల్లలకి ఏ లోటూ రాకుండా చేసుకుంటూ వాళ్లకి ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహించారు.

ఆ శబ్దం విసుగు తెప్పించడంతో... తల్లి ప్రిన్సిపల్‌గా పని చేస్తున్న స్కూల్లోనే బుమ్రా ప్రాథమిక విద్య సాగింది. జస్‌ప్రీత్‌కి చదువు మీద పెద్దగా ఆసక్తి ఉండేది కాదు. క్రికెటర్ కావాలని కలలు కనేవాడు. దల్జీత్ కూడా కొడుకు ఇంజినీరో, డాక్టరో అవ్వాలని ఒత్తిడి తేలేదు. నీ మనసు మాట విను.. కానీ, ఆంగ్ల భాషపై పట్టు సాధించమని మాత్రం చెప్పారట. రెండుమూడు భాషల్లో నైపుణ్యం ఉంటే ఏ వృత్తిలోనైనా ఎదగొచ్చనేది ఆమె నమ్మకం. టివిలో ఫాస్ట్ బౌలింగ్ చూసి రబ్బరు బంతిని గోడకు కొట్టి బౌలింగ్ సాధన చేసేవాడు బుమ్రా. అయితే, రోజూ ఆ శబ్దం దల్జీత్‌కి విసుగు తెప్పించేదట. దాంతో ఓ రోజు తక్కువ సౌండ్ వచ్చేలా ఆడుకోగలిగితేనే ఇంట్లో ఆడమని బుమ్రాకు చెప్పారట. అలా అమ్మ కోపానికి గురవ్వకుండా ఉండేందుకు కనిపెట్టిన టెక్నిక్కే.. అతడి కెరియర్‌ని మలుపు తిప్పింది. బంతిని ఫ్లోరింగ్, గోడ కలిసే చోట వేసి శబ్దాన్ని నియంత్రిస్తూ నేర్చుకున్న తొలిపాఠంతోనే షార్ప్‌గా యార్కర్లు వేయగలుగుతున్నానంటాడు బుమ్రా.

అప్పుడు ఎంతగానో బతిమాలాడు... మొదట్లో క్రికెట్‌లో రాణించగలడో లేడో అని భయపడ్డ. గుజరాత్ అండ్ 16లో ప్రతిభ చూపించినా.. అండర్ 19కి ఎంపిక కాకపోవడం బాధ కలిగించింది. దాంతో ఇక క్రికెట్ వదిలేయమన్నా. తిరిగి చదువుపై దృష్టిపెట్టి ఉద్యోగం సంపాదించమని కోరా. నా మాట కాదనలేకపోయాడు. కొన్నాళ్లు అలానే చేశాడు. కానీ, వాడి మనసు మాత్రం క్రికెట్‌మీదే ఉండేది. అందుకే, తిరిగి నన్ను ఒప్పించాలని పదే పదే ప్రయత్నించేవాడు. నేనూ ఇక వాడి ఆసక్తి చూసి సరేనన్నా. అది మొదలు వాడి దశ తిరిగింది. ముంబై ఇండియన్స్ ఐపిఎల్ జట్టులో సభ్యుడిగా తరవాత మరెన్నో దేశీయ, అంతర్జాతీయ మ్యాచుల్లో ఫాస్ట్ బౌలర్‌గా తన ప్రతిభ చూపించాడు. అయితే, నన్నో విషయం ఇప్పటికీ బాధపెడుతుంది. అప్పట్లో ఆర్థిక పరిస్థితులు బాగోలేక ఆరంభంలో బూమ్రాకు ఓ నాణ్యమైన క్రికెట్ కిట్‌ని కూడా కొనలేకపోయా. నన్ను అర్థం చేసుకుని ఉన్న ఒక జత షూ, టీషర్టులనే ఉతుక్కుని ప్రాక్టీస్ చేసేవాడు. చిన్నప్పటి నుంచీ నా కొడుకు సిగ్గరి. ఏ విషయమైనా నాతో చెప్పనిదే, నా అనుమతి లేనిదే ముందుకెళ్లేవాడు కాదు అంటే తన బిడ్డ గురించి చెప్పి మురిసిపోతారు దల్జీత్. తాజాగా బుమ్రా ఐసిసి టి 20 ప్రపంచకప్ పోటీల్లో ఆటను మలుపు తిప్పడమే కాదు.. 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ గెలుచుకున్నాడు. అమ్మ లేకపోతే క్రికెటర్‌గా నాకు కెరియర్ లేదంటాడు బుమ్రా. ' క్లిష్ట సమయాల్లో స్థితప్రజ్ఞత, సమయ పాలన పాటించడం ఎలానో తల్లి నుంచే నేర్చుకున్నానీ, అమ్మే తన స్ఫూర్తి అని అంటారు. 'నేనీ స్థితిలో ఉండటానికి నా తల్లి చేసిన త్యాగాలెన్నో. తనకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేను. జీవితాంతం ఎలాంటి కష్టం కలగకుండా చూసుకోవడం తప్ప..! మ్యాచ్‌కి ముందు వీలైతే అమ్మను కలుసుకోవడం, లేదంటే ఫోన్లో మాట్లాడడం. సెంటిమెంట్ అని చెబుతాడు ఈ టీమిండియా పేసర్. 2021లో స్పోర్ట్స్ ప్రెజెంటర్ సంజనా గణేశన్‌ను వివాహం చేసుకున్నాడు. ఈ జంటకు ఒక అబ్బాయి.

జుట్టూడకుండా జాగ్రత్తలు..

చిన్న వయసులోనే జుట్టూడిపోవడం అన్నది ఈ మధ్య కామనైపోయింది. ఇందుకు కారణాలెన్నో. అయితే ఎవరికి గత్తలు తీసుకున్నట్లయితే జుట్టూడిపోకుండా కొంతవరకు కాపాడుకోవచ్చు. ఈ క్రమంలో జుట్టు ఆరోగ్యానికి పాటించాల్సిన కొన్ని చిట్కాల గురించి తెలుసుకుందాం..

◆. శరీరానికి హెల్దీ లైఫ్‌స్టైల్ ఎంత అవసరమో..శిరోజాల సంరక్షణకు కూడా ఆరోగ్యకరమైన జీవనశైలి తప్పనిసరి ఇందులో భాగంగా మంచినీళ్లు ఎకునకవగా తీసుకోఆలి. దీనివల్ల శరీరంలో నీటి స్థాయిలు పెరగడమే కాకుండా చరనమంలోని మలినాలు, వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. ఫలితంగా జుట్టుకూడా ఆరోగ్యాన్ని సంతరించుకుంటుంది. అవసరమైతే వైద్యులను సంప్రదించి విటమిన్ సప్లిమెంట్స్ తీసుకోవాలి. ఇందులోని పోషకాలు జుట్టు ఆరోగ్యంగా ఉండడానికి సహకరిస్తాయి.

◆. జుట్టు బాగా ఆరోగ్యంగా పెరగాలంటే క్రమం తప్పకుండా హెయిర్‌ను ట్రిమ్ చేసుకోవాలి.

◆ తలస్నానానికి బాగా వేడిగా ఉండే నీళ్లు ఉపయోగించడం వల్ల జుట్టు కుదుళ్లను నష్టం కలుగుతుంది. కాబట్టి గోరువెచ్చని నీటినే తలస్నానానికి ఉపయోగించాలి. వెంట్రుకలు దృఢత్వాన్ని సంతరాంచుకోవాలంటే స్నానం తర్వాత కండిషనర్‌ను రాసుకోవడం తప్పనిసరి.

◆ స్నానం చేసిన తర్వాత సాధ్యమైనంతవరకు జుట్టును సహజంగానే ఆరనివ్వాలి. వేడి కలిగించే హెయిర్ డ్రయర్స్‌ను అధికంగా వాడడం వల్ల కుదుళ్లలో దురద, అలర్జీలు జుట్టు చివర్లు చిట్లడం.. వంటి సమస్యలు తలెత్తుతాయి. అలాగే తలస్నానం చేశాక జుట్టుకు తుడుచుకునేందుకు రెగ్యులర్ టవల్ బదులు మైక్రోఫైబర్ ర్యాపర్స్‌ను వినియోగిస్తే మేలు.

◆. తలస్నానం చేసిన వెంటనే జుట్టును దువ్వకూడదు. అలా చేస్తే వెంట్రుకలు తెగిపోవడం, ఎక్కువ జుట్టు రాలిపోవడం. వంటి సమస్యలొస్తాయి. జుట్టు దువ్వకోవడానికి కూడా మెత్తటి బ్రిజిల్స్ ఉండే దువ్వెనను ఉపయోగించడం ఉత్తమం.

◆ చల్లటి ప్రదేశాలకూ వెళ్లినప్పుడు ఉన్నితో తయారుచేస్తే టోపీలతో జుట్టును కవర్ చేయడం ఉత్తమం లేకపోతే చల్లటి గాలులు కురులకు నష్టం కలిగిస్తాయి.

◆. కేశ సౌందర్య సమస్యలన్నింటినీ దూరం చేసుకుని ఆరోగ్యకరమైన జుట్టును సొంతం చేసువాలంటే మసాజ్ మించిన సాధనం లేదా కాబట్టి కనీసం వారానికోసారైనా హెయిర్ మసాజ్ చేసుకోవాలి. మసాజ్‌నుమించిన సాధనం లేక ఏమీ లేదు.

ఉద్యోగం మారాల్సిందేనా?

నచ్చిని చోట, ఉన్నతి లేని చోట పనిచేయడం కంటే ప్రత్యామ్నాయం వెతుక్కొని కెరీర్‌లో అభివృద్ధిని సాధించడం ఇటు వ్యక్తిగతంగా, అటు వృత్తిపరంగా మంచిదంటున్నారు. మరి, ఇంతకీ పని వాతావరణాన్ని నెగటివ్‌గా ప్రభావితం చేసే కొన్ని అంశాలేంటో తెలుసుకుందాం..

మిమ్మల్ని దూరం పెడుతున్నారా? .... ఒక బృందం ప్రాజెక్ట్ మీద పని చేస్తోందంటే దానికి సంబంధించిన ప్రతి విషయం, ప్రతి అప్‌డేట్ ఆ గ్రూప్‌లో ఉన్న అందరికీ తెలిస్తేనే కలిసికట్టుగా ముందుకెళ్లగలం.. అనుకున్న సమయానికి చక్కటి అవుట్‌పుట్‌ని కంపెనీకి సమర్పించవచ్చు. అయితే బాగా పనిచేసే వాళ్లపై ఇతర కొలీగ్స్‌కి ఉండే అసూయ, సహోద్యోగుల మధ్య కమ్యూనికేషన్ లోపం, గ్రూపిజం.. వంటి అంశాలు పని వాతావరణాన్ని దెబ్బతీస్తుంటాయి. ఇలాంటి చోట మీరు పని చేస్తున్నా, చక్కటి నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నా మిమ్మల్ని వేరు చేసి చూడడం, పనికి సంబంధించి మీకు ఎలాంటి అప్‌డేట్ చెప్పకపోవడం..వంటి అంశాలు మీ వ్యక్తిగత పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. ఇది క్రమంగా మీ మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. అంటే అంతిమంగా మీ కెరీర్ ఉన్నతికి గండి పడ్డటే! కాబట్టి ఇలాంటి వాతావరణంలో పనిచేస్తున్నప్పుడు మీ వెనక జరిగే గ్రూపిజం, ఆఫీస్ రాజకీయాల గురించి మీ తీరు గురించి ముందుగా పై అధికారులకు తెలియజెప్పే ప్రయత్నం చేయండి. అయిన లాభం లేదనుకుంటే అందులోనే వేరే విభాగానికి మారడం లేదంటే వేరే ఉద్యోగం వెతుకోనకవడం వల్ల కెరీర్ ముందుకెళ్లచ్చు.

ఎంత చేసినా బూడిదలో పోసిన పన్నీరే!..... వచ్చిన ఉద్యోగం వచ్చింది. ఇక నా పనితనమేంటో చూపిస్తా.. అంటూఎంతో ఉత్సాహంగా తాము కోరుకున్న జాబ్‌లో జాయినవుతుంటారు చాలామంది. అయితే అక్కడికెళ్లి కొన్నాళ్ల పాటు ఉద్యోగం చేస్తే గానీ తెలియదు ఆ కంపెనీ పని వాతావరణం గురించి! ఈ క్రమంలో ఎంత పని చేసినా సరైన ప్రోత్సాహకాలు లేకపోవడం, కొన్ని కంపెనీల్లోనైతే పనిచేసే వారికంటే చేయని వారికే అధిక ప్రాధాన్యమిస్తూ వారికే పై అధికారుల నుంచి ప్రోత్సాహం లభించడం..వంటివి కూడా జరుగుతుంటాయి. అయితే ఇలాంటి వాతావరణం ప్రత్యక్షంగా మనం చేసే పనిపైన కూడా ప్రతికూల ప్రభావం చూపుతుంటుంది. 'ఛ..ఛ.. ఎంత పని చేసినా బూడిదలో పోసిన పన్నీరే! అన్న భావన కలిగేలా చేస్తుంది. నిజానికి ఆ ఫీలింగ్ వచ్చిందంటే అలాంటి చోట పని చేయలేమని అర్థం. అందుకే అక్కడే రోజులు గడిపేయడం కాకుండా సత్వరమే వేరే ఉద్యోగంలోకి మారిపోవమే మంచిదంటున్నారు నిపుణులు. దీనివల్ల ఆ సమయాన్ని వేరే కంపెనీలో కరీర్‌లో ఉన్నతి సాధించడానికి వినియోగించుకోవచ్చు.

పనిభారమంతా మీదేనా ?... చేసే ఉద్యోగమేదైనా సరే.. మనకు అప్పగించిన పనికే పరిమితం కాకుండా.. ఫలానా పనిని నేను చేయగలను అన్న ఆత్మవిశ్వాసంతో, యాక్టివ్‌గా ఆ పనిని స్వీకరించాలి. ఈ క్రమంలో మీలోని సృజనాత్మకతను చాటుకుంటే మరి మంచిది అయితే ఈ చురుకుదనం ఒక్కోసారి మన తలపై భారంగా మారే అవకాశాలూ లేకపోలేదు. ఎలాగూ ఈ అమ్మాయి యాక్టివ్‌గా పనిచేస్తుంది కదా అని కొంతమంది అధికారులు సహోద్యోగుల పనిని కూడా వారి నెత్తినేస్తుంటారు. దీనివల్ల మోయలేని భారం మీపై పడడంతో పాటు అంతిమంగా ఇది మీపై ఒత్తిడిని తీసుకొస్తుంది. తద్వారా మీరు చేసే పనిలో నాణ్యత లోపిస్తుంది. అందుకే ఇలా పని విషయంలో మీ తలకు మించిన భారం అనిపిస్తే 'నో' చెప్పడానికి ఎనకాడకూడదని చెబుతున్నారు

ప్రజలకు మేలు చేసేందుకే వైద్య శిబిరం ఏర్పాటు

పులివెందుల రూరల్, మార్చి 09, ప్రభాతవార్త :

పేద ప్రజలు మేలు చేసేందుకే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు జిల్లా వైసిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లా పేర్కొన్నారు. పులివెందుల పట్టణంలోని జెండా మాను వీధిలోని ఉర్దూ కళాశాలలో ఆదివారం విజయ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని జిల్లా వైసిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక దశ తర్వాత కంటి సమస్యలు ఏర్పడడం సహజమని వాటిని దృష్టిలో ఉంచుకుని సాధారణ ప్రజలను పరిగణలోకి తీసుకుని ఉచిత కంటి సేవలను అందించే ప్రయత్నంలో భాగంగా ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవసరమైన మేర వైద్య సలహాలు అందించి కంటి సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించి అవసరమైన ఔషధాలను ఉచితంగానే అందించారు. ఈ కార్యక్రమంలో ఎర్రిపల్లి ఎంపీటీసి అలీ, షబ్బీర్, ఆతిక్, మసీద్, ముత్తవల్లి. డోనాల్డ్ రఫీ అహ్మద్, నూరు తదితరులు పాల్గొన్నారు

ఆటోను ఢీకొట్టిన లారీ

12 మంది కూలీలకు గాయాలు

పులివెందుల రూరల్, మార్చి 09, ప్రభాతవార్త :

పులివెందుల పట్టణంలోని ఫుడ్ అండ్ సైన్స్ కళాశాల సమీపంలో ఆదివారం ఆటోను లారీ ఢీ కొట్టిన ఘటనలో దాదాపు 12 మంది కూలీలకు గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు పులివెందుల పట్టణానికి చెందిన మహిళా కూలీలు ఆటోలో ఇప్పట్ల గ్రామ సమీపంలో ఉన్న వ్యవసాయ భూమిలో కూలి పనుల కోసం వెళ్తుండగా, పులివెందుల నుంచి లింగాల వైపు వెళ్తున్న అరటికాయల లారీ ముందు వెళ్తున్న ఆటోను ఢీకొంది. ఈ ప్రమాదం లో 12 మందికి గాయాలయ్యాయి. భవాని, రాజేశ్వరి లకు తీవ్ర గాయాలు కాగా మిగతా పది మంది కూలీలకు స్వల్ప గాయాలయ్యాయి. సంఘటనా స్థలంలో కూలీల ఆర్తనాదాలు మిన్నంటాయి. కూలీలు స్వల్ప గాయాలతో బయటపడడంతో కూలీలు, కూలీల కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ట్రాఫిక్ సీఐ హాజీవల్లి సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. భవాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ట్రాఫిక్ సీఐ హాజివల్లి తెలిపారు.

కమ్యూనిటీ కో ఆర్డినేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

పులివెందుల రూరల్, మార్చి 09, ప్రభాతవార్త :

రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖలో పనిచేసే కమ్యూనిటీ కోఆర్డినేటర్లు (ఎల్ టు) ఉద్యోగ భద్రత కల్పించాలని ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డిని ఎల్2 ఉద్యోగ సంఘం నేతలు కోరారు. ఆదివారం ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ అభివృద్ధి శాఖ లి2 ఉద్యోగుల సంఘం నేతలు ఇబ్రహీం, రామాంజనేయ రెడ్డి, ఆదిశేషు, సురేష్ బాబు, కంబయ్య, ఆది కృష్ణయ్య, గంగాధరలు కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చే ప్రతి పథకాన్ని గ్రామీణ స్థాయి వరకు తాము తీసుకువెళ్తామని తెలిపారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మానస పుత్రిక అయిన డ్వాక్రా సంఘాల బలోపేతానికి తాము ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. అయినప్పటికీ మాకు ఎలాంటి ఆర్థిక, ఉద్యోగ భద్రతలు లేవని,. ఆరోగ్య, ప్రమాద బీమా కూడా సరిగా లేవని తెలిపారు. ముఖ్యంగా మా ఉద్యోగాలు రెగ్యులరైజేషన్ చేయాలని, ప్రస్తుతం అమల చేస్తున్న ఆరోగ్య బీమాను రూ.50 లక్షలకు పెంచాలని, అలాగే ప్రమాద బీమాను 50 లక్షల వరకు కల్పించాలని, ఉద్యోగ పదవీ విరమణ వయసును 62 సంవత్సరాలకు పెంచాలని ఆయన దృష్టికి తీసుకువెళ్ళారు. తమ సమస్యలను పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మాకు న్యాయం చేయాలని వారు కోరారు.

విధ్యార్థులకు పీఎం ఇంటర్న్‌షిప్

దువ్వూరు, మార్చి 09, ప్రభాతవార్త:

ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకం కింద పది, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా ఉత్తీర్ణులు అయిన అభ్యర్థులు ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకం-2025కు రిజిస్ట్రేషన్‌ను ప్రారంభించారని ఎంపీడీఓ రామకృష్ణ తెలిపారు. ఈ పథకం మంచి పథకం అని, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం కింద శిక్షణ పొందిన వారికి ప్రతి నెల 5వేల రూపాయలు లబ్ది చేకూరుతుందన్నారు. ఈ పథకానికి ధరఖాస్తు చేసుకునే వారు 21నుంచి 24సంవత్సరముల మధ్య ఉండాలని తెలిపారు. ఈ పథకంలో చేరిన అభ్యర్థులకు ఏడాది పాటు శిక్షణ ఉంటుందని, శిక్షణ కాలంలో ప్రతినెల 5వేలు దీంతోపాటు కంపెనీలో చేరేముందు 6వేల రూపాయలు కూడ ఇస్తారన్నారు. ఏడాదిలో 6నెలలు తరగతి గదిలో మిగిలిన 6నెలలు ఫీల్డ్‌లో శిక్షణ ఉంటుందన్నారు. ఈ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన అభ్యర్థులకు వివిధ ఆటోమొబైల్ కంపెనీలలో ఉపాధి కల్పిస్తారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి 800కోట్లు బెడ్జెట్ కేటాయించిందని నిరుద్యోగ యువతకు నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి పని అనుభవాన్ని మెరుగుపడటానికి సహాయపడుతుందన్నారు. ఆసక్తి గల వారు ధరఖాస్తు చేసుకోవాని తెలిపారు.

వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గంగల

పులివెందుల, మార్చి 09, ప్రభాతవార్త :

వైకాపా వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పులివెందుల కు చెందిన గంగల వీరాంజనేయులు (సోఫాల వీర) నియమితులయారు. పులివెందులకు చెందిన ఈయన కొంత కాలంగా వై.ఎస్. కుటుంబ సభ్యులకు వీరాభిమానిగా వ్యవహరిస్తున్నారు. ఆదివారం పులివెందుల లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వైకాపా వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తనను రెండవసారి నియమించడం పట్ల ఆనందం వ్యక్తం చేసారు. వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, పార్టీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఇచ్చిన ఈ పదవికి న్యాయం చేస్తానని చెప్పారు.

12న అంగళ్ళులో వేలంపాటలు

కురబలకోట, మార్చి 9 ప్రభాతవార్త :

మండలంలోని కీలకమైన అంగళ్ళు గ్రామ పంచాయితీకి చెందిన గొర్రెల సంత, టమోటా మార్కెట్‌యార్డుకు ఈనెల 12న వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు గ్రామ సెక్రటరీ ఉదయ్‌కుమార్ తెలిపారు. వీటితో పాటు వారపుసంత కూడా వేలం వేయనున్నట్లు ఆయన తెలిపారు. వేలంపాటల్లో పాల్గొనే గుత్తేదారులు ముందుగా డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని ఆయన కోరారు. ఆరోజున అంగళ్ళు గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణంలో సర్పంచ్ పోరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి అధ్యక్షతన వేలంపాటలు నిర్వహిస్తామన్నారు.

సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే బిజీబిజీ

కలికిరి, మార్చి 9, ప్రభాతవార్త:

పీలేరు నియోజకవర్గంలోని 6 మండలాల ప్రజల సమస్యలు పరిష్కరించడంలో పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి బిజీ బిజీగా గడిపారు. ఆదివారం స్వగృహమైన నగిరిపల్లెలో ఎమ్మెల్యే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో ప్రజలు నగిరిపల్లెకు చేరుకొని తమ సమస్యలు ఎమ్మెల్యేకి వివరించారు. ప్రజల సమస్యలను ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో ఎక్కడా మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. అధికారులు ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజల సమస్యల పట్ల సకాలంలో స్పందించకపోతే వారిపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చేతి బోరుకు మరమ్మతులు చేయించాలి

కలికిరి, మార్చి 9, ప్రభాతవార్త:

కలికిరి-కలకడ మార్గంలోని మేడికుర్తి క్రాస్ వద్ద ఉన్న చేతి బోరు మరమ్మతులకు గురైంది. దీంతో స్థానికులకు, ప్రయాణికులకు మంచినీటి సమస్య తలెత్తింది. నీటి బోరులో మంచినీరు పుష్కలంగా ఉన్నాయి. గత 2 రోజులుగా బోరు మరమ్మతుకు గురై నీరు రావడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేసున్నారు. సంబంధిత అధికారులు చేతి బోరు మరమ్మతులు చేయించి మంచినీటి సమస్య పరిష్కరించాలని ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు.

మాలమహానాడు సింహగర్జనకు తరలిరండి

పోస్టర్ల ఆవిష్కరిస్తున్న దృశ్యం

నిమ్మనపల్లె, మార్చి 9 ప్రభాతవార్త :

తిరుపతిలో ఈనెల 23న జరుగు మాలమహానాడు సింహగర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిమ్మనపల్లె మండలంలో కరపత్రాలు జిల్లా మాల మహానాడు అధ్యక్షులు చింతపర్తి శివకుమార్, కార్యదర్శి వీరజాల మాణిక్యం నేడొక ప్రకటనలో తెలిపారు. వీరు ఆదివారం కరపత్రాల ద్వారా మండలంలోని బండమీదమాలపల్లె, తరిగొండవారిపల్లె, కొత్తపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాలమహానాడు అధ్యక్షులు శివకుమార్, కార్యదర్శి వీరజాల మాణిక్యం, మండల నాయకులు శ్రీరాములు, సుధాకర్, జయన్న, ఎర్రయ్య, జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

రాజంపేట అర్బన్, మార్చి9 ప్రభాతవార్త :

కడప చెన్నై ప్రధాన రహదారి ఓబులవారిపల్లి మండలం బొమ్మవరం క్రాస్ రోడ్డు వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బైక్‌లో వెళుతున్న వెంకటేష్ (26) అక్కడికక్కడ మృతి చెందాడు. మరొక వ్యక్తి గాయాలయ్యాయి. గాయాలకు గురైన విజయ అనే వ్యక్తి ప్రభుత్వ తరలించినట్లు ఓబులవారిపల్లి ఎస్సై మహేష్ నాయుడు తెలిపారు. మృతుడు పుల్లంపేట మండలం అప్పారాకుపేట పంచాయతీ పెరియవరం గ్రామానికి చెందిన వారని తెలిపారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని రైల్వే కోడూరుకు తరలించినట్లు ఆయన తెలిపారు.

ఆవోపా సేవలు మరింత విస్తృతం

బద్వేలు అర్బన్, మార్చి 9 ప్రభాతవార్త

రాబోయే రోజులలో దాతల సహకారంతో ఆవోపా సేవలు మరింత విస్తృతం చేస్తామని అవోపా అధ్యక్షులు నూకల రెడ్డయ్య ప్రధాన కార్యదర్శి సివి నాగేశ్వరరావులు పేర్కొన్నారు. ఆదివారం బద్వేలు పట్టణ అవోపా వారి ఆధ్వర్యంలో హైదరాబాదుకు చెందిన రెక్సర్ ఫార్మా కంపెనీ వారి సహకారంతో పేదలైన ఆర్యవైశ్యులకు పెన్షన్ కార్యక్రమము, అల్పాహార విందు ఉచిత మందుల పంపిణీ చేశారు. అలాగే దాతల సహకారంతో ఉచిత హోమియో క్యాంపును ఏర్పాటు చేయడం జరిగింది. ఆర్థిక కార్యదర్శి తులసి సుబ్రహ్మణ్యం, సలహాదారులు పైడిమరి సుబ్రహ్మణ్యం, సహాయ కార్యదర్శి కార్తీక్, మరియు మహిళా మండలి అధ్యక్షురాలు ఎస్ మాధవిలత, ఉపాధ్యక్షురాలు సుప్రజా, ప్రధాన కార్యదర్శి వాణి, స్పీకర్ స్వర్ణ, అలాగే అవోపా సభ్యులు విశ్వనాథం శ్రీరాములు పెన్షన్‌దారులు బద్వేలు పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయడం జరిగింది. అల్పాహారం విందును కీర్తిశేషులు పత్తి శ్రీనివాసులు జ్ఞాపకార్థము కుటుంబ సభ్యులు సహకారం అందించారు. తదనంతరం ఉచిత హోమియో క్యాంపు నిర్వహించడం జరిగింది.

ఆర్య వైశ్య సంఘం అభివృద్ధే లక్ష్యం

వేంపల్లి, మార్చి 09, ప్రభాతవార్త :

ఆర్య వైశ్య సంఘం అభివృద్ధే తన లక్ష్యమని, శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారికి సేవ చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ వెల్లడించారు. ఆదివారం ఆర్యవైశ్యసంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీవాసవి కళ్యాణ మండపం, ఆర్యవైశ్య మహిళా మండలి సంఘాల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ దేవస్థానం అభివృద్ధితో పాటు సంఘం నియమ నిబంధనలకు ల

మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

రాజంపేట అర్బన్, మార్చి9 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన పథకం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసింది. సమస్యల పరిష్కారం కోసం డిమాండ్ చేస్తూ ఈనెల 19న విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరిగే రాష్ట్ర మహా ధర్నా కరపత్రాలను ఏఐటియుసి నాయకులు విడుదల చేశారు. అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాదరాజు గంగాధర్, మధ్యాహ్న భోజనం పథకం కార్మికులు రాష్ట్ర కార్యదర్శికవిత, ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి ఈ.సి కిందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం డొక్క సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల వేతనాలు నెలకు పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎలాంటి కారణాలు లేకుండా అర్ధాంతరంగా తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు.

బిల్లు వేతనాలు నెలనెలా పెండింగ్ లేకుండా చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంకింద 86.500 పేద మధ్యతరగతి అట్టడుగు వర్గాల చెందిన మహిళ కార్మికులు గత 22 సంవత్సరాలుగా పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అతి తక్కువ వేతనంతో నెలరోజుల పాటు రోజుకి ఎనిమిది గంటలు పని చేస్తే గౌరవేతనం 3000 మాత్రమే అందుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 2019లో వీరికి అప్పటి టిడిపి ప్రభుత్వం 2000 వేతనం పెంచడం జరిగిందన్నారు.. గత ప్రభుత్వం హయాంలో ఒక్క రూపాయి కూడా వేతనం పెరగలేదన్నారు. జగనన్న గోరుముద్ద పేరుతో కార్మికుల శ్రమ దోచుకుంటూ అనేక ఇబ్బందులకు గురి చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఎన్నో పోరాటాలు చేసి నిబంధనలతో అణిచివేసిన ప్రస్తుత ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం పథకంగా పేరు మార్చిందన్నారు. ప్రస్తుతం పెరిగిన నిత్యావసర వస్తువుల ధరల,వైద్యం,విద్య అన్ని ధరలు పెరుగుదల వల్ల కుటుంబం గడవాలంటే కనీసం నెలకు 10 వేలు పెంపుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక విద్యార్థికి 30 చొప్పున మెస్ చార్జీ పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ నాయకులు ఆదినారాయణ, ముజిఫర్, సాంబ, బాబు, రమణ, తదితరులు పాల్గొన్నారు.

జపాన్‌లోని ఐజు విశ్వవిద్యాలయం తో మిట్స్ అవగాహన ఒప్పందం

కురబలకోట, మార్చి 9 ప్రభాతవార్త

జపాన్‌లోని ఐజు విశ్వవిద్యాలయం తో మదనపల్లె సమీపం లోని మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ (మిట్స్) కళాశాల అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ విద్యా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయని, కళాశాలకు పరిశోధన అవకాశాలను మెరుగుపరచడం మరియు విద్యార్థులు మరియు అధ్యాపకులకు ప్రపంచవ్యాప్త బహిర్గతం అందించడం లక్ష్యంగా ఒక ఆశాజనక విద్యా భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేసింది అని, విద్యార్థులు వివిధ విభాగాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కార్యక్రమాలను పూర్తి చేయడానికి మార్గాలు, విద్యా ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ఉమ్మడి పరిశోధన ప్రాజెక్టులు, క్రాస్‌కల్చరల్ లెర్నింగ్ కోసం విద్యార్థి మరియు అధ్యాపకుల మార్పిడి కార్యక్రమాలు, మరియు ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా పాఠ్యాంశ అభివృద్ధి ఈ అవగాహన ఒప్పందం ముఖ్య ఉద్దేశ్యమని ఆయన అన్నారు. సుకహర సునియో, బోర్డ్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్స్ చైర్‌పర్సన్, అధ్యక్షుడు, ఐజు (AIZU) విశ్వవిద్యాలయం, ఈ అవగహన ఒప్పందం పై సంతకం చేసినట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ భాస్కర్ చౌదరి మాట్లాడుతూ, ఈ అవగాహన ఒప్పందం మిట్స్ యొక్క అంతర్జాతీయ ప్రయత్నాలలో ఒక ప్రధాన మైలురాయిని సూచిస్తుంది అని, ఉన్నత విద్యను కోరుకునే మా విద్యార్థులకు కొత్త మార్గాలకు జపాన్ లోని ఈ విశ్వవిద్యాలయం మాకు ఒక మార్గదర్శి అని అన్నారు. ప్రభావవంతమైన విద్యా మరియు పరిశోధన సహకారాలకు ఒక వేదికను ఏర్పాటు చేస్తుంది అని, . విద్యార్థులు, అధ్యాపకులు మరియు పరిశోధకులకు డైనమిక్ మరియు సహాయక వాతావరణాన్ని సృష్టించడంలోను ఈ సహకారం అర్థవంతమైన ప్రపంచ మార్పిడి, వినూత్న పరిశోధన మరియు విద్యా నైపుణ్యానికి మార్గం సుగమం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది అని అన్నారు. ఈ అవగాహన ఒప్పందం కార్యక్రమం లో సీనియర్ మేనేజర్ ఇంటర్నేషనల్ విజయలక్ష్మి. యూ తదితరులు పాల్గొన్నారు. సీనియర్ మేనేజర్ ఇంటర్నేషనల్ విజయలక్ష్మి. యూ మాట్లాడుతూ ఈ ఒప్పందం లో టాట్సుకి కవాగుచి, డైరెక్టర్, సీనియర్ అసోసియేట్ ప్రొఫెసర్, ఆఫీస్ ఫర్ స్ట్రాటజీ ఆఫ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్, సెంటర్ ఫర్ ప్లానింగ్ అండ్ ప్రమోషన్, ది యూనివర్సిటీ ఆఫ్ ఐజు మరియు ప్రొఫెసర్ రాగే ఉదయ్ కిరణ్, ఐజు రీసెర్చ్ క్లస్టర్ (బి) ఐట్రాన్స్పోర్టేషన్ నాయకుడు, అసోసియేట్ ప్రొఫెసర్, ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ విభాగం, ఐజు విశ్వవిద్యాలయం, ఐజువాకామాట్సు, జపాన్ ల సహకారం మరువలేనిది అని ఇదివరుకే తమ కళాశాల 6 మంది విద్యార్థులు వీరి సహకారంతో అంతర్జాతీయ ఇంటెర్షిప్ కూడా పూర్తి చేసారని కళాశాల తరుపున వీరికి కృతజతలు తెలిపారు.

యువత పోరు పోస్టర్స్ ఆవిష్కరన

కడప కార్పొరేషన్ మార్చి 9 ప్రభాతవార్త:

12న యువత పోరు జయప్రదం చేయాలని వైసిపి జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష, ఎమ్మెల్యే డాక్టర్ సుధా విద్యార్థులకు తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. వైసిపి జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు సాయి దత్త ఆధ్వర్యంలో ఆదివారం కడప వైకాపా కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించి విలేకరులతో మాట్లాడారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల్ని చెల్లించకుండా, విద్యార్థులను చదువుకు దూరం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందన్నారు. లక్షల మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు సంబంధించిన ఈ అంశంలో జాప్యం చేయకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన డబ్బులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే విషయమై మార్చి 12వ తేదీన జరుగనున్న యువత పోరును విద్యార్థులు, వారి తల్లిదండ్రులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ సుబ్బారెడ్డి, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు మాజీ చైర్మన్ పులి సునీల్ కుమార్, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు సాయి దత్త, కడప నగర విద్యార్థి విభాగం అధ్యక్షుడు శివారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర పులుల గణన కోసం 128 కెమెరాలు ఏర్పాటు

సిద్దవటం, మార్చి 9, ప్రభాతవార్త:

రాష్ట్ర పులుల గణన కోసం సిద్దవటం రేంజ్‌లో 128 కెమెరాలు ఏర్పాటు చేసినట్లు సిద్దవటం రేంజర్ బి.కళావతి తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటం స్థానిక అటవీ శాఖ కార్యాలయంలో ఆదివారం ఆమె మాట్లాడుతూ కడప డీఎఫ్‌ఓ వినీత్ కుమార్ ఆదేశాల మేరకు పులుల గణన కోసం సిద్దవటం రేంజ్‌లోని 64 స్థానాల్లో ఒక్కో స్థానంలో 2 కెమెరాలు చొప్పున 128 కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత ఏడాది 27 స్థానాల్లో మాత్రమే కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ ఏడాది కొత్తగా మరో 37 స్థానాల్లో కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మార్చి 5వ తేదీ నుంచి ఆదివారం వరకు కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. 40 రోజుల పాటు కెమెరాల్లోని డేటా సేకరించడం జరుగుతుందన్నారు. ఈనెల 24వ తేదీన, ఏప్రిల్ 13వ తేదీన డేటాను సేకరించడం జరుగుతుందని రేంజర్ తెలిపారు.

మహిళ సాధికారతతోనే

సమాజాభివృద్ధి సాధ్యం

బద్వేల్ అర్బన్, మార్చి 9 ప్రభాతవార్త

మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి సాధ్యమని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని సాధన ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ సముద్రాల శ్రీనివాసులు, ఐద్వా పట్టణ కార్యదర్శి సి.రత్నమ్మ లుతెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా ఆదివారం స్థానిక సాధన ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పురపాలక సంఘములో పనిచేస్తున్న పారిశుధ్య మహిళా కార్మికులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా హక్కుల కోసం పోరాటం చేసిన ప్రతీ ఒక్కరికి స్ఫూర్తిదాయకమైన రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని, మహిళ సమానత్వం సాధికరతతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మహిళలు అవకాశాలు ఇస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు వెళుతున్నారని, వ్యవసాయం నుండి అంతరిక్షం వరకు సకల రంగాల్లోనూ స్త్రీలు సమున్నత స్థానాల్లో విశిష్ట కృషి చేస్తున్నారన్నారు.ఉత్పత్తి రంగాల్లో భాగస్వామ్యంతో పాటు సరైన అవకాశాలు ఇస్తే మహిళలు అభివృద్ధిని సాధిస్తారు అనడంలో ఎలాంటి సందేహం లేదని, నేటికీ చట్టసభల్లో మహిళలకు సమచిత స్థానం పాలకులు ఇవ్వడం లేదన్నారు. మహిళలు పని ప్రదేశంలో లైంగిక వేధింపులు మరియు శ్రమ దోపిడీకి గురవుతుండటం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్ షరీఫ్, రూరల్ అధ్యక్షులు ముడమాల ఓబుల్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు యువరాజు, రాజు, బాదుల్లా, మహిళ కన్వీనర్ గురుదేవి, కో కన్వీనర్లు ఫాతిమా, నాగేశ్వరి, ఐద్వా మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు గంప అనంతమ్మ, పట్టణ నాయకురాళ్లు నాగమ్మ, గంప లక్ష్మమ్మ, వెంకటసుబ్బమ్మ, సిఐటియు పట్టణ నాయకులు హరి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల పోస్టర్లు ఆవిష్కరన

ఒంటిమిట్ట మార్చి 9 ప్రభాతవార్త

ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్లు, ఆలయ చరిత్ర తెలియజేసే కరపత్రాలను టిటిడి చైర్మన్ బీ ఆర్ నాయుడు, జేఈఓ వి. వీరబ్రహ్మంతో కలిసి ఆలయం ముందు ఆవిష్కరించారు. ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామివారి ఆలయంలో ఆదివారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 6న శ్రీరామనవమి పోతన జయంతి, ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఏప్రిల్ 9న హనుమంత వాహనం, ఏప్రిల్ 10న గరుడవాహనం, ఏప్రిల్ 11న శ్రీసీతారాముల కల్యాణం, ఏప్రిల్ 12న రథోత్సవం జరుగనున్నాయని తెలిపారు. ఈ ఉత్సవాలకు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులు విశేష సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

విశ్వావసు నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ

ఒంటిమిట్ట మార్చి 9 ప్రభాతవార్త

ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామివారి ఆలయం ముందు ఆదివారం శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగాన్ని టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు, జేఈవో వీరబ్రహ్మంతో కలిసి ఆవిష్కరించారు. ధర్మప్రచారంలో భాగంగా టిటిడి ప్రతి ఏడాదీ తెలుగు సంవత్సరాది అయిన ఉగాది నాటికి పంచాంగాలను ముద్రించి భక్తలోకానికి అందిస్తున్న విషయం తెలిసిందే. అదేప్రకారం ఈ ఏడాది కూడా నూతన సంచాంగాన్ని భక్తులకు అందిస్తోంది. ఇందులో భాగంగా రాబోయే శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగాన్ని ఆకర్షణీయంగా ముద్రించింది. టిటిడిలో నిర్వహించే విశేష ఉత్సవాలు తదితర విషయాలను చక్కగా వివరించారు. రూ.75/ విలువ గల ఈ పంచాంగం తిరుమల, తిరుపతిలో సోమవారం నుంచి భక్తులకు అందుబాటులో ఉంటుంది. మిగతా టిటిడి సమాచార కేంద్రాలలో వచ్చే వారం నుండి పంచాంగం అందుబాటులో ఉంటుంది. ఈ కార్యక్రమంలో ప్రెస్, సేల్స్ వింగ్ ప్రత్యేకాధికారి రామరాజు, డిప్యూటీ ఈవోలు నటేష్ బాబు, ప్రశాంతి, గోవింద రాజన్, సెల్వం, సీపీఆర్వో డా.టి.రవి, ఎస్ఈలు వేంకటేశ్వర్లు, మనోహర్, అడిషనల్ హెల్త్ ఆఫీసర్ డా.సునీల్ కుమార్, వీజీవో శ్రీమతి సదాలక్ష్మి, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ వి. ఆదినారాయణరెడ్డి, ఏవీఎస్వో వై.సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత కళ్యాణమునకు లక్ష రూపాయలు విరాళం

బ్రహ్మంగారిమఠం మార్చి 09 ప్రభాతవార్త

భూత భవిష్యత్తు వర్తమాన కాలజ్ఞానం సృష్టికర్త ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం ప్రాంగణంలో జరుగు గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మాస కల్యాణ మహోత్సవమునకు బాపట్ల జిల్లా కుంచలవారిపాలెం వాస్తవ్యులు అక్కల ఆంజనేయులు రెడ్డి ధర్మపత్ని శివగంగ మాఘ శుద్ధ ద్వాదశి రోజున జరుగు కళ్యాణమునకు 105116 (అక్షరాల ఒక లక్ష ఐదువేల పదహారు రూపాయలు) విరాళమును చెల్లించినట్లు ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మఠంలో జరుగు శాశ్వత కల్యాణమునకు ఎవరైనా భక్తులు విరాళం చెల్లించదలచిన వారు బ్యాంకు ద్వారా కానీ లేదా నేరుగా మఠం కార్యాలయం వద్ద గాని విరాళమును చెల్లించి తగు రసీదును పొందగలరని మరిన్ని వివరములకు 9502986023 నెంబరు ను సంప్రదించగలరని తెలియపరిచారు.ఈ కార్యక్రమంలోఅదాని నారాయణ, వేణుగోపాల్,సన్నెబోయిన కిరణ్ తదితరులు పొల్గొన్నారు.

కురబ దేవర్ల మహాఉత్సవానికి వైసీపీ నాయకులు

రామసముద్రం మార్చి9 ప్రభాతవార్త

మండలం పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ మట్లవారిపల్లె గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించిన కురబ దేవర్ల మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే దేశాయి తిప్పారెడ్డి నియోజకవర్గ సమన్వయ కర్త పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. వీరితో పాటు మండల వైసీపీ నాయకులకు గ్రామ కురవ పెద్దలు ఆలయపూజారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా దేశాయితిప్పారెడ్డి, నిసార్ అహ్మద్ మాట్లాడుతూ కురబకులస్థులు అత్యంత వైభవంగా నిర్వహించిన కురబదేవర్ల ఉత్సవాలను చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు.వర్షాలు బాగా కురిసి పంటలు బాగాపండి రైతులు సుఖ శాంతులతో ఉండాలని ఆ మహాదేవుణ్ణి కోరుకుంటున్నానన్నారు. ఈవేడుకల్లో పాల్గొన్నా నాయకులు దేశాయి తిప్పారెడ్డి, నిసార్ అహ్మద్, సిహెచ్ రామచంద్రారెడ్డి, కేశవరెడ్డి, జిల్లా బిసినాయకులు గెవన్న కొండూరు కృష్ణా రెడ్డి, దొడ్డిపల్లె ఆనంద, సర్పంచ్ రెడ్డెప్ప నాయుడు ఎంపిటీసీ రెడ్డెప్ప, నాగప్ప ఉపసర్పంచ్ దొరబాబు, సుజ్ఞానమూర్తి విజయ్, బాలాజీ, రెడ్డెప్ప చెంగప్ప, తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యం

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

కలకడ మార్చి 9 ప్రభాతవార్త:

ప్రాణాపాయం, అనారోగ్యం ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద దరఖాస్తు చేసుకున్న 23 మందికి చెక్కులను పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పంపిణీ చేశారు. నగిరిపల్లిలో పీలేరు, కలికిరి, వాల్మీకిపురం, గుర్రంకొండ, కలకడ మండలాలకు చెందిన బాధితులకు సీఎం సహాయనిధి కింద రూ. 31.లక్షల 24.వేల 570 వచ్చిన చెక్కులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో బడుగు బలహీన వర్గాలకు పూర్తి భరోసా కల్పిస్తూ, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహాయ నిధి కింద చికిత్స కొరకు తగిన ఆర్థిక సహాయం అందజేసి ఆదుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదలకు ఆర్థికంగా ఆదుకుంటూ ప్రాణాలు కాపాడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ కింద చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలకడ టౌన్ మైనార్టీ ఇంచార్జ్ వై జిలాని భాష తదితరులు పాల్గొన్నారు.

కురబలకోట మాజీ జడ్పిటిసి మృతి

కురబలకోట, మార్చి 9 ప్రభాతవార్త

కురబలకోట మండలం మాజీ జడ్పీటీసీ సుభాష్ రెడ్డి (85) అనారోగ్యంతో నేడు మృతి చెందారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ...వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం. మంగళవారం మండలంలోని జంగావారి పల్లి దగ్గర రేగడ వద్ద అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు

ఎన్టీఆర్ కాలనీలో మోలిక వసతులు

తాగునీటి పథకం ప్రారంభిస్తున్న దృశ్యం

పీలేరు మార్చు 9 ప్రభాతవార్త:

పీలేరు పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో మోలిక వసతులకు కల్పనకు కృషి చేస్తామని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ అధికార ప్రతినిధి కోట పల్లి బాబు రెడ్డి (పురుషోత్తం రెడ్డి) అన్నారు. ఈ మేరకు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఎన్టీఆర్ కాలనీలో త్రాగునీటి పథకం బోరు తవ్వించి మోటారు ఏర్పాటు చేసి పైప్ లైన్ లు కూడా ఏర్పాటు చేశామన్నారు. ఎన్టీఆర్ కాలనీలో ఇంటింటికి కులాయి ఏర్పాటుకు తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇప్పటికే ఇదే కాలనీలో సిమెంట్ కాంక్రీట్ రోడ్లు ఏర్పాటు చేస్తున్నామని అన్ని వీధులకు సిమెంట్ కాంక్రీట్ రోడ్లు ఇంటింటి కులాయి ఎమ్మెల్యే సహకారంతో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. దీంతో కాలనీవాసులు కాలనీకు మోలిక వసతులు, అభివృద్ధి ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డితోనే సాధ్యమని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ పీలేరు డిపో అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనాథ్ రెడ్డి, ప్రముఖ నాయకులు పోలిశెట్టి సురేంద్ర, స్పోర్ట్స్ మల్లి. టిఎన్ఎస్ఎఫ్ ముబారక్, గాండ్ల విజయకుమార్, షరీఫ్, హరి, మునిరాజా, ఎన్టీఆర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి

చిన్నమండెం మార్చి 9 ప్రభాతవార్త:

మండలంలోని దేవగుడిపల్లి గ్రామం జల్లవాండ్లపల్లి సమీపంలోని లక్ష్మి నరసింహస్వామి గుడి వెనుక ఉన్న వంకలో అదివారం ఇసుక కోసం వెళ్లిన ట్రాక్టర్ బోల్తా పడి మల్లూరు గ్రామానికి చెందిన రఫీ (30)ట్రాక్టర్ క్రింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు.వివరాలలోకి వెళితే మల్లూరు గ్రామానికి చెందిన ఉస్మాన్ భాష కు మారుడైన రఫీ ట్రాక్టర్‌తో జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో అతను ఆదివారం ఉదయం 11 గంటల సమయంలో ఇసుక లోడ్ చేసుకొని ఇంటికి వెళ్లే క్రమంలో ఎత్తైన గడ్డ మీదికి ఎక్కే సందర్భంలో ట్రాక్టర్ వెనక్కి వచ్చి బోల్తా పడినట్లు సంఘటన స్థలంలో ఉన్నవారు తెలిపారు. మృతుడు అతని తండ్రికి ఒకడే సంతానం.మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.చిన్న వయసులోనే ఇలా జరగడంతో గ్రామంలో విషాదచ్ఛాయలు అలుముకొన్నాయి. సంఘటా స్థలాన్ని పరిశీలించిన యస్ ఐ సుదాకర్, సిబ్బంది మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నాదెండ్ల మనోహర్‌తో పందిటి మల్లోత్త్ర

మైదుకూరు, మార్చి 09, ప్రభాతవార్త:

జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభను పురస్కరించుకుని కాకినాడ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమును పౌరసరఫరా, ఆహార మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పరిశీలించారు. ఈ సందర్భంగా, జనసేన పార్టీ మైదుకూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీ పందిటి మల్లోత్త మంత్రి గారిని కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చలో పిఠాపురం...

కడప కార్పొరేషన్ మార్చి 9 ప్రభాతవార్త:

ఈ నెల14వ తేదిన పిఠాపురంలో జనసేన పార్టీ ఆవిర్భావ సభకు కడపజిల్లా నుంచి పెద్ద ఏత్తున తరలి రావాలని జనసేన కడప పార్లమెంట్ సమన్వయ కర్త తాతంశెట్టి నాగేంద్ర పిలుపునిచ్చారు. కడప జనసేన నాయకులు జీవీ రమణ, తుంగ రమణయ్య ఆధ్వర్యంలో పండ్రా రంజిత్ కుమార్ అధ్యక్షతన ఆదివారం దేవుని కడప కాలవ ఫంక్షన్ హాల్ లో కార్యకర్తల సమావేశం జరిగింది. అంతకు మునుపు సంధ్య సర్కిల్ నుంచి దేవుని కడప వరకు ర్యాలీ చేశారు. తిరుమల తొలి కడప దేవుని కడప శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గోత్రనామాలతో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించిన అనంతరం చలో పిఠాపురం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తాతంశెట్టి నాగేంద్ర, నేతలు జి.వి రమణ, తుంగ రమణయ్య మాట్లాడుతూ 13న జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి బస్సుల్లో బయలుదేరి 14వ తేదీ పిఠాపురం సభకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ వైస్ చైర్మన్ ఉదయశ్రీ, సీనియర్ నాయకులు వేణు రెడ్డి, నాగార్జున, హరీష్, శివ కళ్యాణ్, అబ్బన్న గారి రాజగోపాల్, మాలె శివ, గోగు భరత్ గజ్జల సాయి, ఉంగరాల విజయ్, తిరుమల శెట్టి సిద్ధార్థ, నాగరాజ్, ఆకుల గోపి, శేషు రాయల్, బసెట్టి స్వరూప్, వినయ్, తేజ, సాయికృష్ణ, బాలు, కుమార్ నాయక్, రామ్ సిద్దు, యువరాజ్ రాము, గౌస్ లాజం, దాదా పీర్, జిలాని భాష, అబ్దుల్ మాలిక్, పవన్ పాల్గొన్నారు.

మాల మహానాడు కమిటీకి వ్యతిరేకంగా పనిచేసే వారిపై చర్యలు తప్పవు

సమావేశంలో మాట్లాడుతున్న మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు

పీలేరు మార్చి 9 ప్రభాతవార్త:

మాల మహానాడు కమిటీకి వ్యతిరేకంగా ఎవరు పనిచేసిన అలాంటి వారిపై చర్యలు తప్పవని మహానాడు రాష్ట్ర అధ్యక్షులు, దళితరత్న డాక్టర్ యమలా సుదర్శనం తెలిపారు. ఆదివారం పీలేరులో జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ మాలమహానాడు కమిటికి వ్యతిరేకంగా ఎవరు ప్రవర్తించినా వారిపై సంఘం తరఫున క్రమ శిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాయలసీమ మాల విద్యార్థి సంఘం అధ్యక్ష పదవి నుంచి మలతోటి నరేష్‌ను తొలగిస్తూ ప్రకటన చేశారు. గతంలో నరేష్ వైయస్ ఆర్ విద్యార్థి విభాగంలో పనిచేస్తూ భూ దందాలు, అక్రమాలకు పాల్పడ్డాడని, సార్వత్రిక ఎన్నికల తర్వాత రాష్ట్రంలో ప్రభు

కోదండ రాముని కళ్యాణానికి వైభవంగా ఏర్పాట్లు : టిటిడి ఛైర్మన్

ఒంటిమిట్ట మార్చి 9 ప్రభాతవార్త

ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 11న జరిగే శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. ఒంటిమిట్టలోని పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం, జిల్లా అధికారులతో ఆదివారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒంటిమిట్టలో జరిగే శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని, అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. టిటిడి అధికారులు, కడప జిల్లా అధికారులు సమన్వయంతో ప్రణాళికా బద్ధంగా, నిర్మాణాత్మకంగా ఏర్పాట్లు చేయాలని కోరారు. భక్తులకు అందరికీ ముత్యాల తలంబ్రాలు, ప్రసాదాలు అందేంచేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఏడాది సీతారాముల కళ్యాణానికి భక్తుల సంఖ్య పెరుగుతోందని, భక్తుల తాకిడికి తగ్గట్టుగా సౌకర్యాలు కల్పించాలన్నారు. టిటిడి విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ మరియు పోలీసులు సమన్వయంతో పనిచేయాలన్నారు. శ్రీ సీతారాముల కళ్యాణం రోజున ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగ రాదని, అవసరమైన జనరేటర్లు ఏర్పాటు చేయాలన్నారు, వేసవి నేపథ్యంలో అగ్ని మాపక శాఖ మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఆహ్వానం పత్రికలు అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు సేవలు అందించేందుకు అవసరమైన శ్రీవారి సేవకులను ఏర్పాటు చేయాలని, భక్తులను ఆకట్టుకునేలా పుష్పాలంకరణ, విద్యుత్ అలంకరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. భక్తులకు త్రాగునీరు, మజ్జిగ, అన్నప్రసాదాలు విరివిగా పంపిణీ చేయాలని కోరారు. అత్యవసర వైద్య సేవలు, అవసరమైన మందులు నిల్వ ఉంచాలన్నారు. శాఖలవారీగా అధికారులు చేయనున్న పనులను ఛైర్మన్‌కు నివేదించారు. ఈ సమావేశంలో కడప ఆర్డీవో శ్రీ జాన్ ఇర్విన్, డిఎస్పీ శ్రీ వేంకటేశ్వర్లు, టిటిడి డిప్యూటీ ఈవోలు శ్రీ నటేష్ బాబు, శ్రీమతి ప్రశాంతి, గోవింద రాజన్, శ్రీ సెల్వం, ఎస్ ఈలు శ్రీ వేంకటేశ్వర్లు, శ్రీ మనోహర్, అడిషనల్ హెల్త్ ఆఫీసర్ డా. సునీల్ కుమార్, వీజీవో శ్రీమతి సదాలక్ష్మి, అసిస్టెంట్ జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీ వి. ఆదినారాయణ రెడ్డి, సేల్స్ వింగ్ ప్రత్యేక అధికారి శ్రీ రామరాజు, ఏవీఎస్వో శ్రీ వై సతీష్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

దేవర ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే

రామసముద్రం, మార్చి9, ప్రభాతవార్త

మండలంలోని శ్రీ బత్తేశ్వర స్వామి కురబదేవర ఉత్సవాలలో ఎమ్మెల్యే షాజహాన్ భాష పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కురబ కులబాంధవ్యులు, ఆలయ అర్చకులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు అయనకు పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు.ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, దుష్యాలవలతో సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ భాష మాట్లాడుతూ మూడు రాష్ట్రాల ప్రజలు వేల సంఖ్యలో ఐక్యమత్యంగా ఇంత వైభవంగా కురబ ఉత్సవాలు జరుపుకోవడం చూస్తుంటే నాకు ఎంతో సంతోషం కలుగుతుందని, బీసీలకు ఎప్పుడు తాను అండగా ఉంటానని, మరియు ఈ ఆలయానికి స్థలాన్ని ఇచ్చిన దాతలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. 10 లక్షల రూపాయలతో కమ్యూనిటీ భవనం నిర్మాణం చేస్తానని, తాగునీటి బోరు ఏర్పాటు చేసి, 10 టాయిలెట్ల నిర్మాణం ను చేపడతామన్నారు. మరియు పోలీస్ సిబ్బంది ఎలాంటి అవంచానీయ సంఘటనలు జరగకుండా 4మంది ఎస్సైలు,10మంది హెచ్సిలు,4 ఏ ఎస్సైలు, 40మంది పిసిలు గట్టి బందోబస్తు కల్పించారు.ఈ కార్యక్రమంలో కురబ సంఘం రాష్ట్రఅధ్యక్షులు రెడ్డి ప్రసాద్, నాగభూషణం, క్రిష్ణంరాజు, క్రిష్ణప్ప, రూపేష్ రెడ్డి, లోకనాథ్ రాజు, హోటల్ నారాయణ స్వామి రాంమూర్తి, తిప్పన్న, మట్లవారిపల్లి వేణు, తాలూకా సిఐ సత్యనారాయణ, రూరల్ సీఐ కళా వెంకటరమణ, బి.కొత్తకోట సిఐ జీవన్ గంగానాథ్,ట్రాఫిక్ సిఐ మోహన్ కుమార్, రామసముద్రం ఎస్సై రవికుమార్,తంబళ్లపల్లి ఎస్సై లోకేష్ రెడ్డి, నిమ్మనపల్లి ఎస్సై తిప్పేస్వామి, వన్ టౌన్ ఎస్సై ఆన్సర్ భాష,కురవ కులస్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండలంలోని భక్తులు పాల్గొన్నారు.అలాగే సందూరు చెరువు దగ్గర భక్తులు తలపై టెక్కాయలు కొట్టడం కార్యక్రమం నిర్వహించారు.

యువతను మోసం చేస్తున్న ప్రభుత్వం

ఎంఎల్ఏ అమర్నాథ్ రెడ్డి ధ్వజం

విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి

రాజంపేట అర్బన్, మార్చి 9 ప్రభాతవార్త

యువతకు నిరుద్యోగ భృతి ఇస్తానని, విద్యార్థులకు ఫ్లీజులు చెల్లిస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం మోసం చేసిందని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ధ్వజమెత్తారు. యువతకు జరిగిన మోసానికి వ్యతిరేకంగా వైసీపీ తలపెట్టిన రాష్ట్ర వ్యాప్తయువత పోరు, కార్యక్రమం విజయవంతం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటి పది నెలలు కావస్తున్న ఇంతవరకు ఎలాంటి హామీలు నెరవేర్చకుండా పబ్బం గడుపుతుందని విమర్శించారు.ఈ నెల 12 వ తేదీన రాయచోటి కలెక్టరేట్ కార్యాలయం వద్ద చేపట్టనున్న యువత పోరు కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి గాలి వీటి వివేక్ రెడ్డి, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి,జిల్లా విద్యార్థి సంఘం అధ్యక్షుడు జగంరెడ్డి కిషోర్ కుమార్ రెడ్డి, జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు వెలగ చర్ల శివ కుమార్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నరేష్, వాణిజ్యం విభాగం అధ్యక్షులు సనిశెట్టి నవీన్, జిల్లా సురేఖ, నియోజవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖాజముద్దిన్, నియోజవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు అబ్దుల్లా, జిల్లా కార్యదర్శి రమేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

పులివెందుల, మార్చి 09, ప్రభాతవార్త :

పులివెందులలోని ఉలిమెల్ల లేక్‌లో ఆదివారం సాయంత్రం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. వేంపల్లికి చెందిన సంసిద్ సతీష్ రెడ్డి స్కూల్ చిన్నారులచే శబరిష్ డ్యాన్స్ మాస్టర్ అధ్వర్యంలో పిల్లలు జానపద, శాస్త్రీయ, సినిమా పాటలకు నృత్య ప్రదర్శనలు నిర్వహించారు మరియు టైక్వాండో ప్రదర్శించారు. పుష్పాంజలి, కుర్చీ మడతపెట్టి, మొక్కజొన్న తోటలో, జింతాక, చిల్ బ్రో తదితర పాటలకు, సినిమా పాటలకు నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ ప్రమీల దేవి మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారు అని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి సుధాకర్, నృత్య శిక్షకుడు శబరీష్, సిబ్బంది పాల్గొన్నారు.

గంగమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

లక్కిరెడ్డిపల్లి; మార్చి 09 ,ప్రభాత వార్త

మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసి ఉన్న గంగమ్మ జాతర ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు గంగమ్మ జాతర ముగిసి వారం రోజులు అవుతున్న గంగమ్మ ఆలయానికి భక్తులు దండోపదండాలుగా వచ్చి అమ్మవారిని దర్శించుకుని బోనాలు మొక్కుబళ్ళు తీర్చుకున్నారు వచ్చిన భక్తులకు ఆలయ గ్రేడ్ 1 కార్య నిర్వహణ అధికారి శ్రీనివాసులు వచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు అనంతరం క్యూలైన్లలో భక్తులు కిక్కిరిశారు ఆలయ అర్చకులు చెల్లు దినేష్ యాదవ్ గంగరాజు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి వచ్చిన భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించి తీర్థప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అరుణ కుటుంబ సభ్యులకు చెక్కు

పీలేరు మార్చి 8 ప్రభాతవార్త :

పీలేరు పట్టణంలోని చెన్నారెడ్డి కాలనీకి చెందిన చెన్నూరి అరుణ ప్రమాదంలో గాయపడటంతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పీలేరు పట్టణ అధ్యక్షులు, చెన్నారెడ్డి కాలనీ ఇంచార్జ్ దల వాయి సురేష్ కుమార్ రెడ్డి (కంచి సూరి)ఇచ్చిన సమాచారంతో బాధితురాలు అరుణ (గ్ర సత్యనారాయణ ముఖ్యమంత్రి సహాయ నిధి కింద దరఖాస్తు చేసుకోవడంతో స్పందించిన ముఖ్యమంత్రి కార్యాలయం రూ.1, లక్షా 66వేల 738 రూపాయలు చెక్కు రావడంతో ఆదివారం ఉదయం నగిరిపల్లిలో పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి తన చేతుల మీదుగా చెక్కును అందజేశారు. చెక్కులు తీసుకున్న బాధితురాలు అరుణ భర్త సత్యనారాయణ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎంఎల్ఏ కిషోర్ కుమార్ రెడ్డి, సురేష్ కుమార్ రెడ్డికు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

భవిష్యత్తుకు పదితో

చక్కటి ప్రణాళిక వేసుకోండి

జమ్మలమడుగు, మార్చి 9, ప్రభాతవార్త:

భవిష్యత్తుకు చక్కటి ప్రణాళిక పదో తరగతి మార్కులతోనే వేసుకోవాల్సి ఉంటుందని బాలాజీ హైస్కూల్ డైరెక్టర్ బైరెడ్డి రవీంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక బాలాజీ హైస్కూల్‌లో 9వ తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హైస్కూలు డైరెక్టర్ రవీంద్రారెడ్డి మాట్లాడుతూ భయాన్ని వదిలి ప్రతి సబ్జెక్టును ఇష్టపడి చదవాలన్నారు. తల్లిదండ్రుల కోసమో, ఉపాధ్యాయుల కోసం చదవద్దని మీ కోసం, మీ భవిష్యత్తు కోసం చదవాలన్నారు. గతంలో 590 క్రాస్ చేసిన విద్యార్థికి ఆ సంవత్సరం ఫీజును తిరిగి ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే ఈ ఏడాదిలో టాన్ ఫస్ట్ వచ్చిన విద్యార్థికి పూర్తిగా ఫీజు వెనకకు ఇస్తానని తెలిపారు. పదిలో గ్రేడ్లలో కానీ మార్కులల్లో కానీ మన స్కూలు విద్యార్థులు సాధించిన తరువాతనే మిగతా విద్యార్థులు ఉంటారన్నారు. ఏవో కేవీపీ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఎదిగే కొద్ది ఒదిగి ఉండాలన్నారు. సమాజంలో విలువలు పాఠశాల స్థాయిలోనే నేర్చుకుంటారని వాటిని జీవితాంతం పాటించాలన్నారు. మీరు సాధించే ఉత్తమమైన మార్కులు మీ తల్లిదండ్రులను, మమ్మల్ని సంతృప్తి మాత్రమే పరుస్తాయని మీకు మాత్రం జీవితానికి బాటలు వేస్తాయన్నారు. అనంతరం భరత్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు సూర్యమిత్ర, సీనియర్ ఉపాధ్యాయులు ఖాసీం, ప్రిన్సిపల్ శిరీష మరియు పదో తరగతి ఉపాధ్యాయులు ప్రసంగించారు. పాఠశాలలోని విద్యార్థుల నుంచి సమాజ సేవలో భాగస్వాములై నేనున్నాను సేవ చేయడానికి అని మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్‌ను స్థాపించి ముందుకు సాగుతున్న ఆ సంస్థ ఛైర్మన్ మోరె లక్ష్మణ్ రాకకు రూ.15వేలు వితరణ చేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సత్యానందం, ప్రసాద్, బాషా పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న భూపేష్‌రెడ్డి

జమ్మలమడుగు, మార్చి 9, ప్రభాతవార్త:

జమ్మలమడుగు పట్టణంలోని జామియా మసీదులో ఆదివారం సాయంత్రం పవిత్ర రంజాన్ మాసం యొక్క ఉపవాస దీక్షలలో భాగంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జమ్మలమడుగు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి, టీడీపీ నాయకులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డిని ముస్లిం సోదరులు కాశ్మీర్ శాలువా, పూలదండలతో ఘనంగా సత్కరించారు. అనంతరం భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా రంజాన్ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులు, చిన్నారులు, పెద్దలు అన్న తేడా లేకుండా ఉపవాస దీక్షలు పాటిస్తారని ఇది ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు. అనంతరం జామియా మసీదు పీఠాధిపతి సాదిక్ పాషా ఖాద్రి మాట్లాడుతూ ఎంతో నియమ నిష్టలతో పాటించే రంజాన్ పండగ ఉపవాస దీక్షలతో తమ జీవిత కాలంలో చేసిన పాపాలు ప్రక్షాళన గావిస్తాయన్నారు. రంజాన్ పండగ ఉపవాస దీక్ష ఆచరించిన ముస్లిం సోదరులు, చిన్నారులు, పెద్దలకు అందరికీ చికెన్ బిర్యానీ, పండ్లు, చల్లటి తాగునీరు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గురువులు, జామియా మసీదు అభివృద్ధి కమిటీ సభ్యులు షేక్ షామీర్‌బాషా, ఖాదర్‌వల్లీ, మదార్‌బాషా, హఫీస్, బాబుల్ ఖాన్, కొమెర్ల శేక్షావలీ, లాలు, ముస్లిం మైనార్టీ నాయకులు బేపారి మహమ్మద్ రఫీ, దలాల్ షబ్బీర్, డంకా ఎస్దాని, ముస్లిం సోదరులు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మహిళా దినోత్సవం సందర్భంగా వస్త్రాల పంపిణీ

ప్రొద్దుటూరు, మార్చి 9, ప్రభాతవార్త :

పట్టణంలోని సైదా గారి వీధిలోని మన ప్రజా సేవా సమితి కార్యాలయంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి విఎస్ ముక్తియార్, ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం, ఎంపీజే రాయలసీమ ఇంచార్జ్ ఎండి అయూబ్ ఖాన్ పాల్గొని 40 మంది పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ మహిళలు ఎంతో ఉన్నత స్థానంలో ఉన్నారని మహిళలపై ఏదో రూపంలో దౌర్జన్యాలు జరుగుతున్నాయని కఠినమైన చట్టాలతో వెంటనే అరికట్టాలని. మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా అధ్యక్షులు జాకిర్, స్థానిక అధ్యక్షులు హుస్సేన్ భాష, ఎంపీజే నాయకులు ముక్తియార్, అస్లాం, సద్భావన సేవా సంఘం కార్యదర్శి శేఖర్, మన ప్రజా సేవాసమితి ఉపాధ్యక్షులు బీటెక్ భాష, కింగ్ భాష, వర్కింగ్ ప్రెసిడెంట్ ఖలీద్, ట్రెజరర్ మెహమూద్, సభ్యుడు ఫరన్ పాల్గొన్నారు.

వస్త్రాలు అందిస్తున్న ఎంపిజే నాయకులు

విద్యార్థులు దిశానిర్దేశం చేసుకోవాలి

వార్షికోత్సవంలో జ్యోతి ప్రజ్వళన చేస్తున్న దృశ్యం

మదనపల్లె, మార్చి 9 ప్రభాతవార్త :

మదనపల్లె రూరల్ మండలం పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అడిషనల్ ఎస్‌పి ఎం. వెంకటాద్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుతం ఉన్నత టెక్నాలజీని అందిపుచ్చుకొని ముందుకు వెళ్ళాలన్నారు. గౌరవ అతిథి సిఐ కె.వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి విద్యార్థులను కలవుకొని చక్కగా చదువుకొని భవిష్యత్తులో ముందుకెళ్ళాలన్నారు. కళాశాల కరస్పాండెంట్ ఆర్.రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి కళాశాలకు, వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. డైరెక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగి పట్టుదలతో విద్యార్థి కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అదిరోహిస్తారని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులైన ఎస్‌పి వెంకటాద్రి, సిఐ వెంకటరమణలను శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, లెక్చరర్లు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు రాయాలి

వేంపల్లి, మార్చి 09, ప్రభాతవార్త :

విద్యార్థులు ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు రాయాలని వేంపల్లి మండల విద్యాశాఖ అధికారి సి ఎస్ జాఫర్ సాదిక్ అన్నారు. వేంపల్లిలోని ఉషా కిరణ్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థిని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. విద్యార్థి జీవితానికి మార్కులు ఒక్కటే ప్రామాణికం కాదని చదువుతోపాటు జీవితానికి అవసరమైన జ్ఞానసమపార్జన చేయాలని, తద్వారా సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని ఆయన ఉద్బోధించారు. పాఠశాల వ్యవస్థాపకులు గుజ్జుల కృష్ణారెడ్డి పదో తరగతి విద్యార్థులు పరీక్షలు వ్రాసేటప్పుడు పాటించాల్సిన మెళకువలను తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని, సమాజాన్ని ప్రభావితం చేసే గొప్ప వ్యక్తులుగా తయారు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

సత్యనారాయణస్వామి ఆలయంలో పూజలు

మదనపల్లె, మార్చి 9 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని చిప్పిలిలో వెలసిన సత్యనారాయణస్వామి ఆలయంలో సోమవారం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమటీ అధ్యక్షులు అమరనాథ్, కార్యదర్శి రామకృష్ణ, కోశాధికారి దివాకర్, కో ఆర్డినేటర్ శివశంకర్‌లు తెలిపారు. ఆదివారం ఆలయంలో సత్యదేవ సదన్ భవన్ ప్రారంభోత్సవ ఆహ్వానపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు ఉదయం గణపతిపూజ, స్వస్తివాచనం, సహస్ర లింగార్చన జరుగుతుందన్నారు. మంగళశారం సహస్రలింగార్జన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి పీఠాధిపతులు అభినవోద్జండ విద్యాశంకరభారతి మహాస్వామి హాజరు అవుతారన్నారు. సాయంత్రం విద్యాశంకర్ భారతీ స్వామి ప్రవచనాలు బోధిస్తారన్నారు.ఈ పూజల్లో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

అన్నదాన ట్రస్టుకు రూ5,13,572 ఆదాయం

తంబళ్లపల్లె మార్చి 9 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లె శ్రీ మల్లయ్య కొండ మల్లికార్జున స్వామి సోషల్ వెల్ఫేర్ అన్నదాన ట్రస్ట్ కు రూ 5,13,572 ఆదాయం లభించినట్లు అన్నదాన కమిటీ చైర్మన్ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఆదివారం మల్లయ్య కొండ కింద మదాతం బావి వద్ద గల కనుగొండ మద్ది రెడ్డి భవన్ లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా అన్నదాన కమిటీ వేలాది మంది భక్తులకు చేసిన అన్నదానం, భక్తుల ద్వారా వచ్చిన ఆదాయ, ఖర్చుల వివరాలపై అన్నదాన కమిటీ సభ్యుల సర్వసభ్య సమావేశం జరిగింది. అన్నదానం కార్యక్రమంలో భాగంగా భక్తులు నగదు, వస్తు రూపంలో విరాళాలు అందజేశారు. ఆ వచ్చిన విరాళాలపై సభ్యులు జమా,ఖర్చులు సభ్యులకు వివరించారు. భక్తులు చందాలు, కానుకలు ద్వారా అందజేసిన విరాళాలు రూ 18,18,694 లక్షలు రాగా ఆ శివరాత్రి పర్వదినాన అన్నదానానికి రూ 13,05,122 ఖర్చు చేశారు. అన్నదాన ఖర్చు పోను రూ 5,13,572 ఆదాయం లభించినట్లు వారు లేఖర్లకు తెలిపారు.

అన్నదాన కమిటీ సభ్యుల సమావేశం.

ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం



వేదమంత్రాలు నడుమ శ్రీ సీతారాముల కళ్యాణం

వాల్మీకిపురం, మార్చి 9 ప్రభాతవార్త:

తితిదే ఆధ్వర్యంలోని స్థానిక పట్టాభిరామాలయంలో శ్రీరాముడి జన్మ నక్షత్రమైన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆదివారం ఉదయం సీతారాముల కల్యాణాన్ని వేదపండితుల మంత్రాల మధ్య కనుల పండువగా నిర్వహించారు. అంతకు మునుపు ఆలయంలో సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభమై నిత్యసేవలను నిర్వహించారు. తదుపరి విశేషాలంకరణలో ముస్తాబైన సీతారాముల వారిని మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రాంగణంలోని ఆస్థాన మండపంలో అధిరోహింప జేశారు హాజరైన భక్తుల సమక్షంలో స్వామి వార్ల కల్యాణాన్ని వైభవంగా జరిపించారు. కల్యాణోత్సవం అనంతరం కల్యాణోత్సవ ఆర్జిత సేవలో పాల్గొన్న దంపతులకు స్వామివారి వస్త్రాలతో పాటు ప్రసాదాలను ఆలయ సిబ్బంది ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బాషికా చార్యులు, క్రిష్ణస్వామి, తితిదే అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం

రామసముద్రం, మార్చి9, ప్రభాతవార్త

మండలంలోని మట్లవారిపల్లి గ్రామ సమీపంలో వెలసిన శ్రీ సిగరేశ్వర, ఉజ్జయనేశ్వర స్వామి ఆలయం నందు ఆదివారం అత్యంత వైభవంగా 12 సంవత్సరాలకు ఒకసారి నిర్వహిస్తున్న కురవదేవర ఉత్సవాల్లో భాగంగా శివపార్వతులకు అంగరంగ వైభవంగా వేద పండితులచే కళ్యాణోత్సవం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా కర్ణాటక తమిళనాడు, రాష్ట్ర నలుమూలల నుండి కురబ కుల బాంధవ్యులు, భక్తులు వేల సంఖ్యలో స్వామివారి కల్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రలయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం బద్రీనాథ్, శ్రీనివాస జువెలరీ కుటుంబ సభ్యులు, రెడ్డివారి కులస్తులు, మండల ప్రజానీకం, వేద పండితులు, భక్తులు పాల్గొనడం జరిగింది.

ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

ముద్దనూరు, మార్చి 09, ప్రభాతవార్త:

పట్టణంలోని ఆర్‌టిపిపి కి వెళ్లే రహదారి సమీపాన ఉన్న మసీదు నందు ఎంతో పవిత్రమైన రంజాన్ ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు ఆదివారం రిటైర్డ్ లెక్చరర్ డాక్టర్ బూచుపల్లి పుల్లారెడ్డి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఇఫ్తార్ విందును ఆరగించారు. ఈ కార్యక్రమంలో కుడుముల శశిధర్ రెడ్డి,కుడుముల భాస్కర్ రెడ్డి, టీచర్ గోపాల్ రెడ్డి ,రిటైర్డ్ టీచర్ రాజగోపాల్ రెడ్డి,వీరారెడ్డి ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

అలరించిన చిన్నారుల శాస్త్రీయ నృత్యాలు

కడప కార్పొరేషన్ మార్చి 9 ప్రభాతవార్త:

ఆదివారం కడప శిల్పారామంలో సాంస్కృతికి కళావేదిక మీద మిస్పా మూవీ వారి సహకారంతో కడప నగరానికి చెందిన కిషోర్ డాన్స్ బృందం రాధిక రాధిక, వస్తావా జానకి, రాను బొంబాయికి రాను, గోపాల గోపాల అంటూ తమ డాన్స్ లతో ప్రేక్షకులను ఉత్సాహపరిచినారు. పల్లె జానపదాలు, శాస్త్రీయ నృత్యాలు సినీ నృత్యాలను ప్రదర్శించినారు. శిల్పారామం పరిపాలన అధికారి పి.శివ ప్రసాద్ రెడ్డి పర్యవేక్షించారు.